

మార్కెట్లకు గణేష్ చవితి శోభ

ఊపందుకున్న పూజాసామగ్రి విక్రయాలు





గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం జోన్ పరిధిలోని మార్కెట్లు, చౌరస్తాల్లో పూజాసామగ్రి విక్రయాలతో కిటకిటలాడాయి. వినాయక విగ్రహాలు, పూలు, పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. మారెడు కాయలు, మేడిపండ్లు, వెంపల్లి, దర్భా. తుమ్మి ఆకు కూర, మామిడి ఆకులు, బంతి పూలు, సీతమ్మ జడ, మర్రి ఊడలు, చింతకాయలు తదితర సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి. పలు ప్రాంతాలలో ప్రజలు సామగ్రి కొనుగోలుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గణపతి ప్రతిమలు రూ.100 నుంచి మొదలుకొని రూ.500 వరకు, విగ్రహాలు రూ.5వేలు మొదలుకొని రూ.20వేల వరకు ధరల్లో ఉన్నాయి.

– వనస్థలిపురం/దిల్‌సుఖ్‌నగర్

మట్టి గణనాథులను పూజిద్దాం


ఐఎస్‌సదన్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి


విగ్రహాలు అందజేస్తున్న ఐఎస్‌సదన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి


సింగరేణిలో విగ్రహాలు అందజేసిన డివిజన్ సీపీఐ కార్యదర్శి షేక్ మహమూద్


మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మొద్దు లచ్చిరెడ్డి



ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ పరిధిలో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాథులనే ప్రతిష్ఠించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినాయక చవితిని కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ బృందం


మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని ప్లకార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


సహారాస్టేట్స్‌కాలనీలో విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


వనస్థలిపురంలో పంపిణీ చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, చింతల రజనీకాంత్


వార్డు కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి


కమలానగర్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కల్లెం నవజీవన్‌రెడ్డి

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

లింగోజిగూడ: మహిళలను వేధించడం, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు హెచ్చరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని బస్టాప్‌లు, రైల్వేస్టేషన్‌లు, కళాశాలలో, పబ్లిక్ స్థలలో యువతులను, మహిళలను వేధిస్తున్న యువకులకు ఎల్‌బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. గత నెల 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 175 ఫిర్యాదులు వచ్చాయని సీపీ తెలిపారు. డెకాయి ఆపరేషన్‌లు, వచ్చిన ఫిర్యాదుల ద్వారా ఇప్పటి వరకు 143 మందిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. అందులో 77మంది మెజార్స్, 66మంది మైనార్స్ ఉన్నారన్నారు. వారిలో 10మందిపై క్రిమినల్స్ కేసులు, 52మందిపై పెట్టీ కేసులు నమోదు చేశామని తెలిపారు. 86 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ రక్షణ విభాగం డీసీపీ టీ.ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్‌ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

రౌడీషీటర్లకు సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ వార్నింగ్

సైదాబాద్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గొడవలు సృష్టిసే కఠిన చర్యలు తీసుకుంటామని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ రౌడీషీటర్లకు వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం ఆయన సైదాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సౌత్‌ఈస్ట్ జోన్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్లకు చెందిన 120 మంది రౌడీషీటర్లు, కమ్యూనల్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నవరాత్రి వేడుకలు ముగిసే వరకు రౌడీషీటర్లలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించబోమన్నారు. గొడవలు, కొట్లాటలకు దూరంగా ఉండాలని, నేరపూరిత చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. తన సూచనలు పాటించని వారిపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ స్వామి, సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

చెరువు బురద తొలగింపు



మన్సూరాబాద్: సాక్షి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన బల్దియా.. ఇది భావ్యమేనా? వార్త కథనానికి జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించారు. నిమజ్జన కొలనులోని బురదను తొలగించి శుభ్రమైన నీటితో నింపేందుకు జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టుకు పనులు అప్పజెప్పింది. సదరు కాంట్రాక్టర్ చెరువులో వేసిన బురదను శుక్రవారం జేసీబీ సహాయంతో తిరిగి దూర ప్రాంతానికి తరలించారు. డివిజన్ ఇంజినీరింగ్ ఏఈ వేణునాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. చెరువు కలుషితం కాకుండ చర్యలు చేపట్టినందుకు స్థానికులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

సిటీ సివిల్ కోర్టు అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కన్నోజు మురళీ మోహన్



సాక్షి, సిటీబ్యూరో: ఉపాధ్యాయులు సమాజాన్ని నిర్మించే గొప్ప వ్యక్తులని, వారిని గౌరవించుకోవడం మన విధి అని సిటీ సివిల్ కోర్టు అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కన్నోజు మురళీ మోహన్ అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట వాసవీ శ్రీ నిలయంలో గురువారం రాత్రి సొసైటీ అధ్యక్షుడు కట్టా భరత్ అధ్యక్షతన గురుపూజోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మురళీ మోహన్ మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయుడు జ్ఞానాన్ని అందించడంతోపాటు విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాడని చెప్పారు. సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా వాసవీ శ్రీ నిలయంలో నివాసం ఉంటున్న 63 మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్, ప్రొఫెసర్లను సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు ఎం.పద్మ, సూర్యపల్లి ఉమాదేవి, గాజుల సర్వమంగళ, కె.పుష్పలత, కె శ్రీలక్ష్మి, ప్రొఫెసర్ డా.ఎం.కిషన్ కుమార్, ఇంజమూరి రఘునందన్, ఇమ్మడి వెంకటేశం, మెరిశెట్టి జానకిరాములు తదితరులు ప్రసంగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు సంజీవరావు, రవీందర్ రెడ్డి, అక్బర్, హర్షవర్ధన్ రెడ్డి, ఉమ, చావా పరమేశ్వరి, విజయ, ప్రముఖులు హనుమంతు రావు, నర్సింహ ప్రసాద్, కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే..




సాక్షి, సిటీబ్యూరో: చింతల్‌కుంటలోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ భీమిడి సుభాష్‌రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆటాపాటలతో ఉర్రూతలూగించారు. ఓ విద్యార్థిని చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్ర భాగ్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు స్థలాన్ని కేటాయించండి


కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ గాంధీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి మలక్‌పేట బీబ్లాక్ క్వార్టర్స్‌లోని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం పలువురు బీజేపీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గాంధీనగర్‌లోని పాఠశాల భవనంలో మూడు గదులలో ఐదు తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. హెడ్‌మాస్టర్‌కు కార్యాలయం, ఉపాధ్యాయులకు స్టాఫ్‌రూం, విద్యార్థులకు క్రీడామైదానం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మలక్‌పేట బీబ్లాక్ క్వార్టర్స్‌లో రెవిన్యూశాఖకు చెందిన స్థలంలో పాఠశాలకు స్థలాన్ని కేటాయించి నూతన భవనాన్ని అన్ని వసతులతో నిర్మించాలని కార్పొరేటర్ కోరారు. ప్రస్తుత పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలిస్తే సమస్య తీవ్రత తెలుస్తుందన్నారు. తమ వినతికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీజేపీ నాయకులు వినోద్‌గౌడ్, నవీన పటాలే, భరద్వాజ్, కార్తీక్ ఉన్నారు.

తెలంగాణ ఖ్యాతిని పెంచిన దీప్తి



చాదర్‌ఘాట్: పారా క్రీడాకారిణి జీవన్‌జీ దీప్తి తెలంగాణ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిందని వికలాంగు సహకార సంస్థ చైర్మన్ ఎం.వీరయ్య అన్నారు. పారా ఒలంపిక్స్‌లో కాంస్యం సాధించి నగరానికి చేరుకున్న క్రీడాకారిణి దీప్తిని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరయ్య దీప్తిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, సింగారపు బాబు, ప్రశాంత్, పారా క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆరు నెలల నుంచి జీతాలు లేవు

వికలాంగుల కార్పొరేషన్ ఉద్యోగుల ఆవేదన

చాదర్‌ఘాట్: ఆరు నెలల నుంచి జీతాలు లేక వికలాంగుల సహకార సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పుకోలేక... చెప్పుకుంటే మెమోలు జారీ చేస్తారనే భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అసలే దివ్యాంగులు జీతాలు వస్తేనే కుటుంబాలు గడుస్తాయి. ఆరు నెలల నుంచి జీతాలు లేకపోవటంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.




మండపాలకు వాహనంలో తరలిస్తూ..


వనస్థలిపురం రామాలయం ప్రాంగణంలో




వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద




కొనుగోలు చేసి తరలిస్తున్న భక్తులు

గణపతి బప్ప ఆగమన్..

పూజించేందుకు మేం సిద్ధం!



గణపయ్య రాకకు వేచిన ఉన్న మండపాలు ఎదురు చూస్తున్నట్లు కనిపిస్తోంది. మండపాలను ఏర్పాటు చేసుకున్న భక్తుల్లో కొందరి గణేష్ విగ్రహాలను రెండు రోజుల ముందుగానే విగ్రహాలను తీసుకొచ్చి పెట్టారు. మరికొందరు శనివారం తెల్లవారుజామున విగ్రహాలను తీసుకొచ్చి మండపాలను అలంకరించుకున్నారు. కొందరు భారీ సెట్టింగులతో మండపాలను ఆకర్షణీయంగా అలంకరిస్తున్నారు. గల్లీలు, కాలనీలు విద్యుద్దీపాల వెలుగులో కళకళలాడుతున్నాయి. భారీ గణనాథులను ధూల్‌పేట్, ఉప్పల్, నాగోల్, హయత్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక వాహనాలలో తీసుకురావడం కనిపించింది. వాహనాలలో గణపతులను తరలిస్తూ యువత "బోలో గణేష్ మహరాజ్ కీ జై.. గణపతిబప్పా మోరియా"నినాదాలు చేస్తూ ఉత్సాహంగా కనిపించారు.

– చైతన్యపురి